# దివ్యాంగులకు పింఛన్లు చారిత్రాత్మకం



జనగామ : సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- ఇలాంటి పథకం దేశంలో ఎక్కడాలేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం
- పల్లాకు మద్దతు ప్రకటించిన దివ్యాంగులు
- హాజరైన రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బొడకుంటి వెంకటేశ్వర్లు

జనగామ, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : దివ్యాంగులకు ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు అందించడం చారిత్రాత్మకమని, దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం నిరాటకంగా పింఛన్లు అందజేస్తున్నదని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు దైవ సమానులని, సమాజంలో వారిని అందరూ గౌరవించాలని కోరారు. దివ్యాంగులు గౌరవంగా బతకాలని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4016 పింఛన్ అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.6016 పింఛన్ అందజేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు..**

సీఎం కేసీఆర్ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపారని మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, జనగామ జిల్లా జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. పదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నామని, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందన్నారు. దళిత, మైనారిటీ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ చేతిలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉంటుందన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సమ్మేళనంలో దివ్యాంగుల సంఘాల నాయకులు పంతులు ప్రభాకర్‌రావు, గజ్జి శంకర్, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌరారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

వర్గల్, నవంబర్ 5 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీకి పట్టం కట్టాలని వైస్ ఎంపీపీ కడపల బాల్‌రెడ్డి, రైతుబంధు సమితి చైర్మన్ పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నారెడ్డి మహిపాల్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని గౌరారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేసి కరెంట్ కష్టాలు, బీజేపీకి ఓటేసి గ్యాస్ ధరమంటలు తెచ్చుకోవద్దని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు బుడిగెస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బాల మురళీగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు కరుణాకర్, కుమార్, గణేశ్ పాల్గొన్నారు.

**గౌరారంలో ఎన్నికల ప్రచారం..**

మండలంలోని గౌరారంలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. రాజీవ్ రహదారి సమీపంలోని కూరగాయల మార్కెట్‌లో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి కూరగాయలు అమ్మే మహిళను కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి

చేర్యాల, నవంబర్ 5 : చేర్యాల పట్టణాన్ని బీఆర్ఎస్ సర్కారు అన్ని విధాలా అభివృద్ధి చేసిందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 9,10వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడు శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కొండయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం నాలుగు మండలాల అధ్యక్షుడు అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

## 'పల్లా'కు విరాళం అందజేత

చేర్యాల, నవంబర్ 5 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం మండలంలోని ఆకునూరు బేడబుడగ జంగాల కాలనీవాసులు రూ.5 వేల విరాళం అందజేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కాలనీకి వెళ్లడంతో బేడబుడగ జంగాల నాయకులు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మర్కూక్, నవంబర్ 5 : మన ప్రభుత్వాన్ని మనమే కాపాడుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని కర్కపట్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన కురుమలు



ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్తున్న కురుమ సంఘం, బీఆర్ఎస్ నాయకులు


చేర్యాల, నవంబర్ 5 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన కురమ సమ్మేళనానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి కురుమ సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణంలో కురుమ సంఘం నాయకులు ర్యాలీని మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు అడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, బీఆర్ఎస్ నాయకుడు గోనే హరి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కురమ సంఘం మండల అధక్షుడు రాజయ్య, నాయకులు ఐలయ్య, సిద్ధయ్య, రాజు, సత్య నారాయణ, కొమురయ్య, సిద్ధులు పాల్గొన్నారు.

**మద్దూరులో..**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 5 : జనగామ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుమలతామల్లేశం, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఐలయ్య, ఓయూ జేఏసీ నాయకుడు కమలాకర్, ఏఎంసీ డైరెక్టర్ ఉమామహేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశం, ఉపసర్పంచ్ మాధవీగోపాల్, నాయకులు వెంకట్రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకోవద్దు

చేర్యాల, నవంబర్ 5 : కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని, ప్రతిపక్ష నాయకులు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు పట్టించుకోవద్దని ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం సూచించారు. ఆదివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. అన్నివర్గాలకు సముచిత న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రేఖామల్లేశ్‌యాదవ్, రైతుబంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్ మహేందర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడుబాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ సదానందం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దాసు, ఉపాధ్యక్షుడు రాజు, ప్రచార కార్యదర్శి లక్ష్మణ్, రజక సంఘం యువజన అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.



చేర్యాల మండలం ఆకునూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

## ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు

ములుగు, నవంబర్ 5 : ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదని ఏఎంసీ చైర్మన్ జహంగీర్ అన్నారు. ఆదివారం ములుగు మండలం వాగునూతిలో తూప్రాన్‌కు చెందిన సుమా రు 40 మంది కాంగ్రెస్ మైనార్టీ విభాగం కార్యకర్తలు డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. పార్టీలో చేరినవారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలంతా బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువుదీరనున్నందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు హైమద్, సర్వర్, ఫారూఖ్, నజీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఏఎంసీ చైర్మన్ జహంగీర్

## బీఆర్ఎస్ హయాంలో అన్నివర్గాలకు సముచిత న్యాయం



ఎల్లయ్యగూడెంలో మహిళలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న సద్గుణారవీందర్

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 5 : బీఆర్ఎస్ హయాంలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండలం పీటీ వెంకటపూర్, ఎల్లయ్యగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణారవీందర్, కుకునూరుపల్లి సర్పంచ్ జయంతీనరేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య, నాయకులు పత్తిరి రాము, ప్రదీప్‌యాదవ్, కానుగుల చంద్రం, మహేశ్‌యాదవ్, లంబ మైసయ్య, స్వామియాదవ్, మహిపాల్, రవి పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

గజ్వేల్, నవంబర్ 5 : గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ముక్తకంఠంతో అన్నివర్గాల ప్రజలు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నారు. గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ చెరుకు చంద్రమోహన్‌రెడ్డిని కలిసి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ రెండుసార్లు కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచిన తర్వాత అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ఎవరూ చేయలేని విధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సలాం, వార్డు సభ్యుడు రిజ్వాన్, జహంగీర్, మహ్మద్ సలీం, బాబు, మగ్బూల్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రాజు పాల్గొన్నారు.



శ్రీగిరిపల్లిలో సర్పంచ్‌కి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న మైనార్టీ సోదరులు